M. R. Ry.,

Reg. No. M. 2580.
సంవత్సరం చందా రు. 4-0-0 లు.



నెల్లూరుజిల్లా జమీందారి రైతు సంఘ పక్షమున ప్రకటింపబడు వారపత్రిక

సంపుటము ౧ | ఆదివారము | 1-6-1930 | నెల్లూరు. | సంచిక ౧౧

## ముల్లు—మొగ్గ.

పాలికుడు.

కావలిలో క్రొత్తగా తాలూకాబోర్డుకు సంబంధించిన కాగితాలలో "గంగాభాగీరథీ సమానురాలైన"..."కుంకుమశోభితురాలైన"...అనేకక్షణాలుగల కొన్ని జాబులు బయటపడినవి. ఇవి ఎన్నుకోబడినవారికంట! అధ్యక్షుడు ఆఫీసు వారి వాలాలో జారైనవి. ఇక బాధ్యులెవరో!

• • •

ఇదిగూడ ఒక విధమైన అధికార దుర్వినియోగం క్రిందకు వస్తుంది. అవును వీటికి యీ ఎండలలో ఇంట్లో తీయబడి దొరకదు. పైన అద నారి క్రొత్త మోసగాటానికి ఎందుకు పాల్పడాల క్రిటీవ్ కాపటా బోర్డు ఆఫీసుమీద ఏకురశా వున్నంతవరకు.

• • •

రెడ్లు పురాతన గౌరవాన్ని చెప్పుకొని బిరికవల్లించేగాని క్రొత్తగ ఏమీగడించడంలేదు. పోలీసుడిమీద కొప్పడ్డా రెడ్లు తమస్థితిని తెలిసికోకుండా ఆత్మగౌరవము పోగొట్టుకుంటూన్నారనక తప్పదు.

• • •

తన యింటి పాలు పెరుగు మొదలైనవి వకీలుకు పంపి రెడ్డిసుబ్బయ్య వకీలు వంటబ్రాహ్మణుడు దొడ్లో దోసిటపోసిన పులిగంజి అన్నం తిని వస్తాడు. • • •

అధికారులు ఇతర కారణాలచేత మతిదప్పి అర్జీ రెుత్తుకొనిపోయిన తమ్ముడిని తిట్టి జవాను అర్ధచంద్రప్రయోగాలకు పాల్పడితే బ్రొద్దున్నే అన్న పుల్లాడీసు రొమ్ముమీదపాలలో మోటారులోకోయి క్షమాపణ వేడివస్తాడు.

**శాసనసభ ఎన్నికలు ఆగస్టులో జరుగును.**

ఈమారు ఎస్టేటు ల్యాండు ఆక్టు సవరణకువచ్చును.

జాగ్రత!

ఇందు మీమాటపలుకగలిగినదెవరు? ధైర్యము వహింపుడు.

ఈమారు రెండు స్థానములకును జమీందారులే పోటీచేయుదురట! వీరా మీప్రతినిధులు.

లక్షాధికారైయుండి నలుగురు మనుష్యులు చేతులలో వుంటారని రు. 18 నాకరికి పోలీసుల్గొగ్గి ప్రభుత్వ గారిమంలో తనకోయన మీద ఆధారపడిఉండే రివిన్యూ ఇన్‌స్పెక్టరు రచ్చమీద కూర్చొనివున్నా చేతులు గట్టుకొని నిలబడి తనపదవి గవర్నరుపదవికి మించిందనుకొంటాడు యల్లారెడ్డి.

ఆంగ్లభాషలో మంచి పట్టాలబొంది ఇంటికి వచ్చి బూజు పట్టుకూ అర్థంలేనిపదవులకు ఆద్రులు జొస్తూ అధికారులక్రింది మాపులు కృపావలోకనాలనుకొంటూ అల్ప సంతోషముతో కాడిస్తూ పొర్లతాడు తూర్పిధి లచ్చారెడ్డి

• • •

తాలూకాబోర్డు పదవులు మొదలైన దమ్మిడీన్నర గౌరవాలకు మోహాలుబడి ఊర్లో పార్టీలు పెట్టుకొని యిల్లు మీద యీవానిమొదలు వకీలు గుమాస్తా వరకు గల ప్రమదగణం కాలిదెబ్బలు తిరుపతి వెంకటేశ్వరుల పాదరక్షస్పర్శనుకొని మురుస్తుంటాడు మూడో ఫారంచదువుతూ భోగం ఆమె వలపు కోర్కెపై చదువుచాలించిన రెడ్లోచిం బ్బాయి. • • •

పెట్టేకర్చు పెడుతూ, చేసేపని చేస్తూ కాపనవెంకయ్యమాట జవదాటకుండా లోకుల మొగమాట ఆయనభక్తికి వదలి పూసరవిల్లి రంగుల వలె వివిధ రకాల గుడ్డలుధరిస్తూ పెద్దవాళ్ళ కీర్తిని తారు బూస్తూ మోటారు దుమ్ముతో మేఘాల కల్పిస్తూ పోతుండారు పిల్లరెడ్లు.

• • •

స్వలాభ మెరుగని ఒక రెడ్డి యువకుడు మాదూగుడ్డా కట్టని పెద్ద అధికారుల కరస్పర్శకుగా దేశసేవోద్యమాలలో అడ్డునిలిచి రెండు విధాలా భగ్నమనోరథుడౌతున్నారు.

• • •

ముఖ్యంగా వస్తువు మార్కెట్‌లో గొని [illegible] పాలించిన రెడ్డిసామ్రాజ్యప్రతిభ రాంట్లో యిమిడి [illegible] న్నదని వాయతూ ప్రక్క దారులోపలి నవ్వులతో నాడు బక్కారెడ్డి

• •

## వెంకటగిరి తాలూకా చెఱువుల దుస్థితి.

కట్టలులేని చెరువులలో నీరులేదు—
నీరుండిన చెరువుల కట్టలు తెగినవి.

ఈ నెల 14, 15 తేదీలలో వెంకటగిరి తాలూకాలో యుంటిని. ఇప్పుడు యీ మధ్య కురియబడిన వర్షమువల్ల తటాకములన్నియు నిర్మల జలపూరితములై శోభిల్ల కెరటముల తుంపురలచే చూపరుల హృదయముల రంజింపజేయుచు సంతోషమును పట్టజాలక తమ క్షేత్రములకెల్లను వెడలి సస్యపాదపములతో కలసిమెలసి నడుపురు మాయమనట్లు తమ హర్షమునుటంకై యతి - చున్నవి. యీ దృశ్యమును —చున్నది. యీ వంక సంతసమును [illegible] యైన తగ్గించుటకు కరి చెరువు [illegible] కలవు. వర్షమధికమైనను లేక స్వల్పమైనను ఆ ఫసలీ నష్టమే తప్పదు. కొండల గాలిచే లేచిన కెరటముల తాకుడుచే చెఱువుకట్టలు తెరిగోసి పట్టి మెరుపయి కట్టలు తెగిపోవును. కొన్ని చెఱువులు కట్టలు తెగిపోయినవట. యివిగూడను నిలువజాలవని రైతులు భయపడుచున్నారు. యీ ప్రమాదము లకు ప్రభువులు చలించరట. రైతులే అలలకు అడ్డు మండలద్దమునైరి కాపాడుకొనుచున్నారు. ఇప్పుడు కొన్ని చెఱువులకు పైనుండి నీటిపాయదలవాకలు గలవు. వానికి అడకట్టలువైచి చెఱువులకు త్రిప్పిన పక్షమున పలుచోట్ల తప్పక ఫలించును. పరమేశ్వరుడిచ్చిన జలమును కాచుటకే సహాయపడని ప్రభువులు వారిని అడకట్టలు కట్టుమని ప్రార్థించుట సమంజసముగాదు. గాని యీ పరిపాలన గవర్నమెంటువారిదే అయినయెడల యీ గ్రామముల రైతులంత దుర్బలురుగానుండరని దృఢముగా చెప్పగలను. మూడు సంవత్సరములక్రింద నష్టపోయిన భూములకు యీ సంవత్సరము వసూలుచేయుట చాలఘోరమని రైతులు కడుపులుమండి చేయుచున్నారు. తక్కిన విషయములలో ప్రభువుగారెట్లు ప్రవర్తించినను చెఱువుల విషయములో అశ్రద్ధ చేయుట చాల ఘోరము. కామధేనువైనను కడుపు నిండ మేతవేయుచున్నా పాలిచ్చును. కడుపులు మాడ్చి పాలుపిండిన ఎన్నాళ్లు పాలీయగలవు. కొన్నాళ్లకు నెత్తురుపిండి నిరుత్సాహము కలుగ జేయకమానవు. ప్రజాక్షేమమునకై పరమేశ్వరునిచే నియమింపబడిన ప్రభువులు దయతో తమ కన్నబిడ్డలవలె ప్రేమించి చెఱువులవిషయమై తగు శ్రద్ధ వహింపవలెనని వారిని వినయ వాత్సల్యములతో ప్రార్థించుచున్నాను.

ఇట్లు,
కొడవలూరు బలరా[illegible]స.

## వెంకటగిరి జమీందార్ల అక్రమం.

వేపచెట్టు కొట్టినందున రు. 72 జుల్మానా.

వెంకటగిరి సంస్థానంయిలాకా పోలూరుతాలూకాలోచేరిన తిరగ్రామములో గ్రామానికి ఉత్తరపు దిట్టమీదొంకలో వక వేపమాను గాలికి పడిపోయినది. ఆమాను రు 4–0–0 లు క్రయంచేయును. డొంకన వున్న మానికి సంస్థానంవారికి యేమిసంబంధము లేదని ఆ గ్రామస్థులు అందరుకలసి ఆ గ్రామాన లోయుండు వెంకటేశ్వరాలయమునకు యిచ్చారు. మును పనికివచ్చునని [illegible] తహశీలుదారు మైలవరం సుబ్బయ్యగారికి తెలిసి వారు స్వయముగావచ్చి విచారించి అక్రమముగా ఆ మానును పెకలించుకొనిపోయినారు. మీ మీద క్రిమినల్ కేసు పెట్టుతామని బెదిరించి తనకు రు 25–0–0 లు యివ్వవలసినదిగా కోరినందుకు వారు డొంకపోరంబోకులో వున్న మానికి గ్రామస్థులకు హక్కులేదా మాకు యెందుకుయివ్వవలెను అని నిరాకరించినారు.

### న్యాయవిచారణకు దిక్కెవరు?

ఆపల గ్రామమునసబు కట్టీతలారి జవానుల పిలిపించి జబర్దస్తీ హడావిడీచూపి మీ మీద క్రిమినల్ కేసుపెట్టించి మిమ్ములనందరిని జైలుకుపంపించుతాను. అనే మొదలైన ప్రగల్భములనుగట్టి అట్టహాసములచే చాలాభయపరచి రు. 72–0–0 డెబ్బయిరెండు రూపాయలు సర్కారువారికి చెల్లించవలసినదిగా నిర్బంధపరచినందున గ్రామస్థులు న్యాయాన్యాయములు విచారించువారు యీ సంస్థానములో లేనేలేరు. వ్యవహారమునకు పోయినయెడల యెంత ఖర్చుపెట్టిఅయినా హైకోర్టువరకులాగిఅయినా మనల చాలా నష్టకష్టముల పాలుచేసుతారని కంటనీరుగార్చుచు గుటకలు మ్రింగుచు దుర్యోధనమంత్రో అని కొట్టుకుంటూ ఆ బాధలకు శుష్కదరిద్రులు వారుచెప్పినప్రకారం రు 72–0–0 లు సమర్పించుకుని గంగజాతరచేసి గంగనువెళ్లనంపిన మోస్తరుగా వారిని పంపించినారు. సదరు పడిపోయినమాను క్రమముగా రాజాగారికి హక్కుకలిగి యుండినను చేయు క్రయం రు 4–0–0 లున్నా యింకా అధనముగా రు 4–0–0 లున్నా జుల్మానా రు 8–0–0 లే తీసుకొనవలెను. అటుగాక చేయుక్రయం గాక 17 వంతులు అధనముగా చెల్లించినారు. తహశీలుదారుగారు అడిగినలంచమే యిచ్చియుండిన ఎడల అరవంతే అయియుండేడిది.

### స్వల్పజీతముల దుష్ఫలము.

యీ ప్రకారం యీ జమీందారి తాబేదార్లు చేయడం యేమనగా వారికి స్వల్పజీతములున్నా ఆ జీతములయినా ఆరు నెలలు దాటేన వెనుక యిచ్చేటందువల్లనున్నా తహశీలుదారుని వారికి యిచ్చుజీతము నెల 1-కి 40–0–0 లున్నా వారికంటుమనిషికిన్ని, బండివాడికిన్ని, బండిఎద్దులకున్నూ చాలీచాలకనే పోతున్నది. అతని [illegible] నెలనెలకు రాదుగదా మిగిలిన [illegible] [illegible] యీకత్తు ఆతాలూకాలో యుండే రైతు జనుల ఆధారముమీదనే యుండుటవల్ల వారి న్యాయాలను ఆచారములను యేటుకలిపి వారి యిష్టప్రకారం విపరీత అన్యాయములు కల్పించేసి యీ రైతులను అదలించి, బెదరించి, పీడించి, పిప్పిచేసి బ్రతుకుట సహజమైపోయున్నది. యిట్టి అక్రమములకు యీ తీరనిరైతులు యెన్నిరోజులు అయినా ఆందోళన సల్పక పూర్వమునే నిరతించుచుందురా? యీ రైతులకు యీశ్వరుడైనా భగవదనుగ్రహము గలుగుగాక.

ఒక విలేఖరి.

## 33 సం॥ అనుభవించిన భూమిని లాగికొనుట.

వెంకటగిరి జమీందారీలో భూమికి ఋణంతీరినా దావాకు ఋణంతీరలేదు.

పోలూరుతాలూకా బోడిలింగాలపాడు గ్రామములో ఆదూరు నారాయణుడనువాడు షుమారు 30 సంవత్సరములకు మునుపు కాపురముండినాడు అప్పుడు తనకు యేదోకొంచెం పట్టా భూమి ఆదే గ్రామంలో యుండినది. అతను ఆ భూమిని విక్రయించి సూళూరుపేటలో యిల్లుకట్టుకొని షుమారు 25 సంవత్సరములు జీవించి చెంగుంటకువచ్చి కాలినొకరి యిప్పటికి 8 సంవత్సరములుగా చేసుకుంటూయున్నాడు. యిట్లు ఆ గ్రామములోనే కాపురంలేక ఆ భూములు తన స్వాధీనములోలేక యితర గ్రామములో కూలిజీవనం చేసి యిప్పుడు తలారి నౌకరిచేయు సదరు ఆదూరు నారాయణుడి మీద తాను మొదట విక్రయించేసిన భూమికొరకై నెం. 301/30 నెం శ్రీ వెంకటగిరి మహారాజాగారు దావాచేసి నోటీసులు జారీ కాబడినవి. తాను గ్రామంవదలిన తర్వాత సర్వే అయినది. అనుభవందార్లకు పట్టాలు యిచ్చినారు. అనుభవం వదలి 33 సంవత్సరములు అయినది. యిప్పుడు అతనిమీద దావాచేసితే అతను అన్యాయముగా నష్టకష్టములపాలు కావలయునుగదా! యీ గ్రుడ్డికోరతనమువల్ల యెందరో తీరనిబెడదలు కలరని ఇందువల్ల వ్రాయుటకు విన్నవించుకున్నాను.

ఒక ఖండ్రిగ వాసి.

వ్యవసాయ క్షేత్రము.

## పైరులను బాధకరమగు కీటకములు.

అన్ని విధముల పైరులకు కీటకముల బాధ కలదు. అవి చిన్నవయినప్పటికి విస్తారముగా యుండుటచేత తరచుగా పైరులను మిక్కిలి చెరుపు చేయును. వర్షపు చినుకులు చిన్నవయినను అవి విస్తారముగా పడుటచే పెద్ద ప్రవాహమయి పొలములకు చెరుపుచేయును. పురుగుల విషయముకూడా అటువంటిదే. ఒక పురుగు దాని జీవితకాలమెల్ల కొన్ని ఆకులను మాత్రము తినునుగాని లెక్కలేని పురుగులసంఖ్య పైరులో పడిన ఇవి అన్నియుూకలసి ప్రతి ఆకునుతినివేసి పైరును పాడుచేయును. తన పైరునకు పురుగులచే చెరుపు తగులుచున్నదని ప్రతి రయితుకు తెలుసును. దానిని నివారణ చేయుమార్గము తెలుసుకొనుటకు అనేక పర్యాయములు కోరియుందురు. సర్కారువారు ప్రస్తుతము అన్ని పురుగుల పరీక్ష నిమిత్తమై (Study), అందులో ముఖ్యముగా పైరులకు చెరుపుచేయు పురుగుల పరీక్ష నిమిత్తమై ప్రత్యేకముగా ఒక దొర గారిని నియమించియున్నారు. వ్యవసాయదారులు భూమిఖామందులు వారిపైరులు పురుగులచే నాశనము చేయబడినను, లేక పురుగుపట్టునని భయముగలిగినను వెంటనే సదరు సర్కారు అధికారికి తెలియచేసుకొని వారి సలహా కోరవలెను. ప్రస్తుతము ప్రతిజాతి పురుగు బాధను నివారణచేయుటకు సాధ్యముకాకపోయినను, అనేక పురుగు జాతుల విషయములలో సలహాలీయబడును. ఇదిగాక మిడతవంటి పురుగులు పడి విస్తారము నష్టము కలుగేయెడల పురుగులను పరీక్షించి అప్పటిసంగతి సందర్భములను విచారించి తగిన సహాయము చేయుటకుగాను, యీ విషయములలో తెలిసిన యొక యుద్యోగస్థుడు పంపబడును. సాధారణముగా బాధపరిచే పురుగులను చూపనిది సలహానిచ్చుటకు వీలుపడదు. "నా వరి పైరునకు పురుగు నేనేమి చేయవలెనో దయచేసి తెలుపకోరెదను," అని వ్రాయుటవలన ప్రయోజనము లేదు. వరి పైరునకు పట్టు పురుగులలో అధమము పండ్రెండు జాతులు కలవు. గనుక యేవిధమయిన పురుగుపట్టినదో తెలియదు. అట్లు తెలియనప్పుడు సలహానిచ్చుటకు వీలుపడదు. పైరులకు బాధకలిగించునట్టిగాని, బాధ కలిగించునని అనుమానించినట్టి పురుగులను మాదిరిగా పంపించవలెను. అప్పుడు యే జాతిపురుగు నిజముగా నాశనము చేయుచున్నదో తెలుసుకొని, తగినవుపాయములు తెలుపబడును. జీవముతోయున్న పురుగులను ఒక కర్ర డబ్బీలోగాని, సత్తు డబ్బీలోగాని వేసి కొంచెము నలిపిన కాకితపుముక్కలన్న అవి తిను ఆకులనుగాని, కాడలుగాని మార్గములో ఆహారమునకుగాను ఆ డబ్బీలో వేసి టప్పాలో రిజష్టరు చేయని బంగీగా (unregistered parcel) పంపవలెను. సత్తు డబ్బీ దొరకనియెడల ఒక వెదురు గొట్టములో జీవముతోయున్న పురుగులను వేసి కార్కుమూతిగాని కర్రమూతిగాని అమర్చి పంపవచ్చును. మూత గట్టిగా యుండునట్లు జాగ్రతగా చూడవలెను. బంగిమీద యెంటమాలజిస్టుగారి విలాసము కాకుండా పంపువారి పేరు విలాసమును వివరముగా వ్రాయవలెను. ఆ బంగీతోగూడా వేరేవుత్తరములో పంపబడిన పురుగులగురించి తమకు తెలిసినంత, యేపురుగుపట్టినది, యేవిధముగా పైరుకు హానిచేసినది, ఎంతవరకు నష్టము కలుగచేసినది ఎప్పుడు మొదట కనుగొనబడినది, యిందుకు మునుపు ఎప్పుడయినను యీ చీడ పట్టినది లేనిది, మొదలగు వివరములు స్పష్టముగా వ్రాసిపంపవలెను. పురుగుల సంబంధించినయీవత్తు బంగీలు వుత్తరములు యీ దిగువ విలాసమునకు వ్రాయబడవలెను.

వ్యవసాయ శాఖా ప్రచురణము.

---

ఇంటివైద్యము.

## కరక్కాయ.

కాలక్రమమున బాగుగపండి భూమిపై రాలినదియు, క్రొత్తగను, గట్టిగను, గుండ్రముగను, లావుగను నీళ్ళలోవైచిన మునుగునదియును, లావు బెరడుగలిగి, చిన్నవిత్తులు గలిగియుండు కరక్కాయ ప్రశస్తమైనవగుటచేత సమస్తరోగములను పోగొట్టి సుగుణములనిచ్చును.

కరక్కాయ చప్పగను, మిక్కిలివగరుగను వుండును. అగ్నిదీపనము చేయును. శుక్రవృద్ధి, నేత్రములకు హితము, శరీరపుష్టి వీట్లనుకలుగజేయును. మరియు నిది శ్వాసము, కాసము, ప్రమేహము, మూలశంక, నులిపురుగులు, మలబద్ధము, గుల్మము, ప్లీహము వీట్లను నశింపచేయును. మధురముగను, పుల్లగను నుండుటవలన వాతమును, వగరుగనుండుటవలన పిత్తమును, కారముగనుండుటవలన కఫమును పోగొట్టును. నూరి పుచ్చుకొనిన విరేచనమగును. ఉడికించి పుచ్చుకొనిన మలమును గట్టిపరచును.

కరక్కాయను యెండకాలమునందు బెల్లముతోను, వర్షకాలమునందు సైంధవలవణముతోను, శరత్కాలమునందు తెల్లచక్కెరతోను, హేమంతకాలమునందు శొంఠితోను, శిశిరకాలమునందు పిప్పళ్ళతోను, వసంతకాలమునందు తేనెతోనుచేర్చి భుజించిన "గరుత్మంతుడు సర్పములను నశింపజేయునట్లు" సర్వరోగములను నశింపజేయును.

యం. కొండయ్య.

---

దేవాలయ ప్రవేశ సత్యాగ్రహ విజయం.

బెంగాలులో మున్షిగంజ్ నందు కాళీదేవాలయ ప్రవేశమునకు అస్పృశ్యులు 9 నెలలుగా సత్యాగ్రహము జరుపుచుండిరి. యిప్పుడు 200 మంది స్త్రీలు దేవాలయ తలుపులుదెరచి అస్పృశ్యులను దేవాలయములోనికి రానిచ్చిరి.

తంతితీగల నరుకుడు.

దేశమునందు పెషావరు మొదలు కన్యాకుమారివరకు చాలచోట్ల తంతితీగలను నరికివేయబడినవి. మన మండలమున కొడవలూరు దగ్గరగూడ నరకబడినవి. కాంగ్రెసుపై నిందమోపుటకు ఒక రెడ్డి దీనిని గావించినట్లు అనుమానింపబడుచున్నది.

టాగూరు ఉపన్యాసములు.

మహాకవి రవీంద్రనాథ టాగూరుగారు లండనులో హిబ్బర్టు ఉపన్యాసముల ప్రారంభించిరి. మొదటి ఉపన్యాసము "మనుజుని మతము" గూర్చి భాషించిరి.

---

జమీందారి రైతు
1—6—1930
ఆదివారము.

## జాగరణము!

సత్యాగ్రహ మహాసంరంభము ప్రారంభింపబడినది మొదలు మూకీభావము వహించియుండిన అధికారుల ఉద్యమాసక్తులకు విసుగు జనింపనున్న యీ తరుణమున మండల నాయకుల నిర్బంధించి మరల అఖండోత్సాహమును రేకెత్తింపజేసిరి. నిర్బంధ మహావ్యాకమునకు సంపన్నులు, అజేయోత్సాహభూషితులు ఐదుగురు రెడ్డియువకులు ప్రథమ కబళమైరి. రెండవ కబళముగ యల్లాయపాళెం యువకులు మరి ఒక శెట్టిగారు సమర్పించుకొనిరి.

దుర్భర నరకకూపములగు చెరసాలలేల నేడు క్షేమంకర పరిణయ గృహములైనవి? ఐశ్వర్యపు ఒడిలో లాలింపబడుచుండిన ఐహికవాంఛారహితులేల కష్టముల వరించుచున్నారు? అగ్నిపర్వత అగాధకుహరమునందలి కుములువలె స్వాతంత్ర్యేచ్ఛ హృదయములందు రేగిరేగి మానసిక అశాంతినిగూర్చి భారతీయ మానసమును ప్రబుద్ధులజేసి యీ సత్యాగ్రహ సమర రూపమును దాల్పజేసినది. అఖండ బ్రిటీషుసామ్రాజ్యము భారతీయుల యిప్పటి నాగరికస్థితి గొనివచ్చినదను విషయము సంశయించువారు లేరు! శాంతియుతమైన రాజ్యాంగవిధాన ప్రదాయినియనుట నిర్వివాదము కానీ, విదేశీయుల స్వారాజ్య కల్పమగు సర్వేశపాలనము లోపభూయిష్టమైన స్వరాజ్యమునకు సాటికాదను పాశ్చాత్యసూత్రమే నేటి ప్రచలనమునకు బీజము. మునుపటివలె రాజకీయములే వృత్తిగాగలిగిన ఏ కొలదిమంది విద్యాధికులో నేటి ఉద్యమ భారదూర్వహులుగా లేరు. స్వాతంత్ర్య శంఖానినాదము …ంత గ్రామ్యకుటీరములలో గూడ …న్నది. కొన్ని సంస్కరణములకే అర్హమును పొందుచుండిన పెద్దలలు డొమినియన్ స్టేటసుకు తక్కువ గిట్టదనుచున్నారు. అనేకులు ఇంగ్లీషురచయితలు వాకొనుచున్నట్లు మహాత్మునితో ఏకీభవించకున్నను వారి యీ యుద్యమమును ధిక్కరించువారేలేక సంధి వారితోనే చేసికొనవమని ఎలుగెత్తి చాటుచున్నారు. వీనియు బధిరులగుచో రాజకీయవేత్తల కావాసమగు ఇంగ్లండు పదకమును చేతులార చెడగొట్టినదగును. మహోజ్జ్వలాసక్తిని శాంతిమయ జృంభణమును అపార్థమునుచేయక ఇట్టి ప్రచలనము దైవసంకల్పమని దానిని సన్మార్గమున నడుపుట నేర్పరితనము.

సంపన్నులగు రెడ్డియువకులు చెరసాలలలోనికి పరుగులెత్తుటయందలి అంతరార్థమేమి? వ్యక్తిగతములగు సఫల నొందవలసిన కార్యములేవు. వీరికిసామాన్య ప్రజయొక్క ఆకలిబాధావానలమువలెకాల్చు తమ తుష్ణను కొనిరి: బీదలఆశ్రయహీనుల బాధల స్మరణమే వారి రమ్యహర్మ్య వాసమును కంటకనిర్మితపాన్పుగమార్చినది. అహో! ఇంతటి మహోన్నత మానసిక నైర్మల్యము, వైశాల్యములకు హేతువెద్ది? బుద్ధభగవానుడు, క్రీస్తుదేవుడు, మహమ్మదు ప్రవక్త మొదలుగాగల ఋషిశ్రేష్ఠులు జర్జరితపత్నులై కృశీభూతాంగములతో కనుగొన్న సత్యజ్యోతి జన్యమైన యీ సమత్వ భావాంకురమునకు తొలకరి యయినట్టి గాంధీమహాత్ముని నిర్మల చరిత, అహింసాప్రబోధములను క్రైస్తవ ప్రపంచము ఉపేక్షింపరాదు. మానవలోకమును స్వర్గతుల్యముగ జేయదలచి ఋషులు వాంఛించిన మానసిక ప్రవృత్తికి ఇది ప్రథమ సోపానము.

గోపాలరెడ్డి పూర్వసంచితముచే యోగ్యత గల సంపన్నుడు, సువాసగుబాళించు అభిరుచులు గలవాడు, హృదయము నిచ్చు మిత్రుడు, ధనికుడయ్యు ధనికుల క్రూరనిరంకుశతచే ఇతనిమేనుపులకలెత్తును. ఏవిధమైన నిరంకుశతలనుగాని సహింపని హృదయమగుటచే నేటి విదేశీయుల నిరంకుశతపై తిరుగుబాటు గావించుచున్నాడు. ఇతని హృదయావేదనమే నవ్యభారతావేదనము. ఇతని తిరుగుబాటే తరుణభారత స్వాతంత్ర్యేచ్ఛ. దీనిని నిరోధించిన వక్రమార్గముల దొక్కను. అట్టి అవకాశముల గల్పింపరని బ్రిటీషు రాజనీతియందు మా కత్యంత విశ్వాసము.

---

## మరికొన్ని నోటీసులు.

---

మైపాడులో తాటిచెట్ల నరికివేయుటకు క్రిందివారికి నోటీసు ఒసంగబడియున్నది. 2 తేదీకి వాయిదా వేయబడినది:—

గండవరపు హనుమారెడ్డి, పట్నం బాలిరెడ్డి, పరిటిరెడ్డి కోదండరామిరెడ్డి, దేశా వెంకురెడ్డి, కాటం రెడ్డి లచ్చారెడ్డి.

### సత్యాగ్రహము.

నాగపూరునందు మహారాష్ట్రనాయకుడు శాస్త్రయు అభయంకరుగారు అరెస్టుచేయబడిరి. వరాలాదాడియందు దెబ్బలు తిన్న మరియొకడు చనిపోయినాడు. కెయిరాతాలూకాలో 6953 వాలంటీర్లు చేరియున్నారు. 1824 మునసబులు రాజీనామా లొసంగిరి. వేదారణ్యములో డాక్టరు రాజన్ గారిని అరెస్టుచేసిరి. మదరాసు నగరము 13 మందిని అరెస్టుచేసిరి.

### సైనిక శాసన ధిక్కారము.

షోలాపూరునందు సైనికశాసనము ప్రకారము జాతీయ పతాకములు నిషేధింపబడుటచే అచట సత్యాగ్రహము జరుపుటకు తీర్మానింపబడినది.

### షుమారు 4000 శిక్షితులు.

ఇంతవరకు దేశమంతటను సత్యాగ్రహ సైనికులు 4000 మంది కారాగృహములకు పంపబడియున్నారు.

### వాణిజ్యసంఘమువారి విజ్ఞాపన.

భారతదేశము నందుగల అన్ని వాణిజ్య సంఘములవారును కలసి రాజకీయ పరిస్థితులను గూర్చి ఒక విజ్ఞాపనము వైస్‌రాయిగారికిపంపిరి. అందు బ్రిటీషువారి వాగ్దానములు తృప్తిని గూర్పజాలకున్నవనియు, గాంధిజీలేని రౌండుటేబిలు సమావేశము నిష్ఫలమనియు, వారి 11 షరతులు వెంటనే పూర్తిచేసిన కనడా ఆస్ట్రేలియాలవంటి స్వపరిపాలనము నొసంగవలయుననియు, దీనికి తక్కువ ఎవరికిగాని తృప్తిని గూర్చజాలదనియు, 1921 అసహాయోద్యమమునకు యిప్పటి సత్యాగ్రహమునకు చాలభేదముగలదు. యిప్పుడు గాంధిజీ ఉద్యమమును ఏ రాజకీయపక్షముగాని నిరోధింపుటలేదు. రౌండుటేబిల్ సభ డొమినియన్ స్టేటసును గూర్చి చర్చించినగాని లాభములేదు. మహాత్మునితో రాజీచేసికొనిననేగాని దేశమున శాంతిచేకూరదనియు మొదలగు అంశము… ప్రకటనమునందు గలవు.

# యల్లాయపాళెం సత్యాగ్రహులకు శిక్ష.

కల్లుగొలలను నరికినందులకు.

యల్లాయపాళెంలో 25 తేది తాటిగొలలను నరికినందులకు 14 మందిని అరెస్టుచేసిరి. రెండవ దినము 4 బాలురను విడిచివేసిరి. 29 తేది విచారణలో ఒకసాక్షియు జేరయునకు ఒప్పుకొనలేదు. అందుచే వారిని విడిచిరి. మిగత క్రింది 9 మందికి 3 మాసముల కఠినశిక్ష విధించిరి:—

1. పూసి సుందరరామిరెడ్డిగారు
2. ఇసనాక వెంకురెడ్డిగారు
3. ముటుమూడి పేరారెడ్డిగారు
4. మాదిరెడ్డి రాఘవరెడ్డిగారు
5. కిట్టా కస్తూరిరెడ్డిగారు
6. పూండ్ల ఆదెపరెడ్డిగారు
7. ఉమ్మిడిశెట్టి సోమయ్యశెట్టిగారు
8. తత్తమూరు కోటయ్యగారు
9. కడియం రామయ్యగారు

నాగమూరు రాఘవులశెట్టిగారికి శిక్ష.

29 తేది కావలి, నాప్తత్యేల నాగమూరు రాఘవులుశెట్టిగారిని గూడూరులోజిల్లా మేజస్ట్రేటుగారు 108 సెక్షను క్రింద విచారించి ఒకసంవత్సరం విడిఖైదు విధించిరి. వెంటనే వేలూరుకు శెట్టిగారిని తీసికొనిపోయిరి.

**విశ్రాంతి.**

ఇంతవరకు నెల్లూరుమండలమున

**15 మంది**

కారాగారమున విశ్రాంతి గైకొను చున్నారు.

వాలంటీర్లకు ఆతిథ్యమిచ్చినందుకుడిస్మిసు.

నరసారావుపేట డివిజనులో కోటపోలూరు గ్రామమునసబు బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు ప్రచారమునకుబోవుచున్న శ్రీపాటిబండ కనకమ్మ మొదలగు వారలకు ఆతిథ్యమిచ్చినారని డిస్మిసు చేయుటకుముందు సస్పెండు చేయబడినట్లు తెలియుచున్నది.

విప్లవగీతములు.

రావల్పిండియందు 7 గురు నాయకుల విచారణసమయమున విప్లవగీతములను పాడినగుంపును పోలీసులాఠీలతో బాదిరి. చాలమందికి గాయములు తగిలినవి 56 మందిని అరెస్టుచేసిరి.

# సర్వతోముఖాభివృద్ధినొందుచున్న సత్యాగ్రహము.

మహమ్మదీయుల సహకారము — ఐరోపీయుల క్రైస్తవుల సానుభూతి.

"బ్రిటిషు ప్రభుత్వమునకు విముఖులు—విరోధులు వారును విరోధులే !!"— నైజాం ప్రభువు.

## మాలవియాగారి అరెస్టు—విడుదల.

నెల్లూరు మండలమున గొలల నరుకుట.

కరాచీ మహమ్మదీయుల సహకారము.

కరాచీ మహమ్మదీయులు మౌల్వీమహమ్మద్ సిద్దిఖ్ గారి అధ్యక్షతక్రిందసమావేశమై జమయత్ ఉల్ ఉలేమావారి తీర్మానానుసారముగ సత్యాగ్రహఉద్యమమున చేరవలయునని తీర్మానించిరి.

గుంటూరులో అరెస్టులు.

గుంటూరుమండలమున సత్యాగ్రహము తీవ్రరూపమును దాల్చియున్నది. అనుదినము చాల జట్లువారు అరెస్టుచేయబడుచున్నారు. గొలల నరికినందులకు విశేషముగ అరెస్టులు జరుగుచున్నవి.

నిర్జీవమైన శాసనము—రాజకీయమున మానవత్వము.

మహాకవి రవీంద్రనాథ టాగూరు లండనులో భారత పరిస్థితులను గూర్చి యిట్లు ప్రకటించుచున్నారు:—

బ్రిటిషు జాతియందలి మానవత్వమున నాకత్యంతవిశ్వాసముగలదు. భారత దేశమునందలి ప్రతిస్పర్ధ గొప్ప ప్రతిష్టలు బ్రిటిషువారికే చెందవలయును. ఇర్విన్ ప్రభువు మానవులలో అత్యంతము శ్రేష్ఠమైన ఇంగ్లీషువారిలో ఆదర్శప్రాయమైన పెద్దమనిషి. నిర్జీవమైన యంత్రరూపమైన శాసనమునకు ప్రజలుతలయొగ్గునంతవరకు ఫలితము బాగుగనేయుండును. కావునయిప్పటి పరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యము కాదు గాంధీజీతానుగూడ మానవుడనియే చాటుచున్నారు. పడమటిదేశ నాగరికత భారతదేశమునకు సత్యస్వరూపమైన విజ్ఞానము నేగాక దౌష్ట్యమైన స్వార్థాపేక్షకు సత్యమును ఉపయోగించు అధర్మవిధానమును గూడ గొని వచ్చినది. ఇరుదేశములవారు యంత్రశాసనముల లెక్కింపక మానవత్వమును గురితింపగోరుచున్నాను.

వెంటనేడొమినియన్ స్టేటసునొసగవలయు

వెయిల్సుఫోర్డుగారు "న్యూలీడరు" లో వ్రాయుచు భారత దేశమునకు వెంటనే డొమినియన్ స్టేటసు నొసంగనిచో చెయిజారి పోవుననియు వెంటనే మహాత్మునితో రాయభారముల నెరపవలయునినియు లేబరు ప్రభుత్వమునకు హితబోధించు చున్నారు.

వడాలాదాడి.

వడాలా కొఠారుపై 25 తేది దాడి జరిపిరి. ప్రేక్షకులు గాక వేయిమంది పాల్గొనిరి. పోలీసువారు లాఠీలతో మోద చాలమందికి గాయములు తగిలినవి. 110 మందిని అరెస్టు చేసిరి. ఇద్దరు భారతప్రజాసేవకులకు కవాలీలకూడ దెబ్బలు తగిలినవి.

సత్యాగ్రహ విజయము.

బొంబాయిలో వర్తకులు ఒక గొప్ప ఉత్సవము గావింప 2 లక్షలకుపైగ జనులు పాల్గొనిరి. అంత పోలీసువారు ఉత్సవమునునిరోధించిరి. సత్యాగ్రహమును అవలంభింపదలచగ పోలీసు వుత్సవమును సాగనిచ్చిరి. విఠల్‌గారి అధ్యక్షతక్రింద పెద్ద సభ జరిగినది.

నైజాంగారి ప్రకటనము.

హైదరాబాదు నైజాంగారు— సత్యాగ్రహము అరిష్టదాయకమనియు, అనాదినుండి తమ వంశీయులు రాజభక్తిపరాయణులనియు కావున యిప్పుడుగూడ ఆంగ్లేయ ప్రభుత్వమునకు సహాయము చేయుదురనియు, ఒడంబడికల ప్రకారము బ్రిటిషు ప్రభుత్వమునకు విముఖులు, విరోధులు తమకుగూడ విరోధులే అగుదురనియు ఒక ప్రకటనను గావించిరి.

మదరాసునాయకుల శిక్ష.

మదరాసునాయకులు బులుసు రామభోగరావుగారికి 6 మాసములు విడిశిక్ష విధింపబడెను. వారి అనుచరులు దర్భా వెంకటాద్రి మొదలగు 9 మందికి 3 నెలలు కఠినశిక్ష విధింపబడినవి.

ఉక్కాడి శిబిరమును పోలీసు స్వాధీనపరచుకొనుట.

ఉక్కాడీయందలి వాలెంటీరు శిబిరమును ప్రభుత్వము స్వాధీనపరచుకొని వాలెంటీర్లను పొమ్మనగా వారు పోలేదు. బలవంతముగా వారిని ఎత్తుకొనిపోయిరి. 6 మందికిపైన చేరకూడదనగా 10 మంది జట్లుగా తిర్పుండి వచ్చుకొనుచున్నారు.

మరియొక ఆంధ్ర వనిత నిర్బంధము

...కినాడవాస్తవ్యురాలు

చేసినారు. విశాఖపట్నమున అరెస్టు చేయబడి 9 మాసములు శిక్ష విధింపబడెను.

### శాస్త్రి పదవిని వదలుకొనుట.

డాక్టరు వి. జి. ధంజయగారు తమకు ప్రభుత్వమొసంగిన శాస్త్రి బిరుదమును ప్రభుత్వ విధానముపట్ల అసమ్మతిని తెలుపుటకుగా వదలుకొనిరి. గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు తమ పదవాదు కాశపశ్రా పట్టభద్రత్వమును వదలుకొనిరి.

### భారత క్రైస్తవుల సహాయము.

భారత క్రైస్తవ వార్షిక సమావేశము బెంగుళూరునందు కూడి మహాత్మునికి అహింసా సమరమునందు విజయము చేకూరునట్లును, ఇర్విన్ ప్రభుత్వ సకాలమున కనికరపడి శాంతిని నెలకొల్పు శక్తిని పొందుటకును ప్రార్థనలు సలిపిరి.

చక్కరయ్య శెట్టిగారు (అధ్యక్షుడు.) మహాత్ముని ఉద్యమమును క్రైస్తు ప్రవాదమునకు పోల్చి గాంధీజీ ప్రపంచములో అహింసా పరితంత్రమైన తీవ్ర విప్లవకారుడని నుడివిరి. దుర్ఘటమైన అహింసాక్రమమును గాంధీజీ సాగించుచున్నారు అనిరి.

### కామన్సులో చర్చ.

కామన్సుసభలో బ్రోక్వేగారు భారతదేశ చర్చను ప్రారంభించిరి. బెన్గారి జీతమును అసమ్మతిని తెలుపుటకుగాను తగ్గించవలయునను వినయము ఆమోదింపబడెను. బెన్గారు ప్రత్యుత్తర మొసగుచు భారతస్థితి బాగున్నదనియు, ప్రాణహానిను రాడి తమ చర్యలను సమర్థించుకొనుచు మహాత్మ దీయులు సత్యాగ్రహమున చేరలేదనిరి.

### గుంటూరులో 32 క్షత్రియుల అరెస్టు.

రేపాకల సుబ్బరాజు మొదలగు ఏగురికి 9 మాసముల కఠినశిక్ష విధింపబడినది. ఇంతేకాక సత్యాగ్రహమున 32 క్షత్రియులు శిక్షితులై యున్నారు. బెజవాడలో డాక్టరు హనుమంతరావుగారికి శిక్ష విధింపబడినది.

### శిస్తుల నిరాకరణము.

నెల్లూరుమండలమున అలగానిపాటి రైతులు మహాత్ముని నిర్బంధించినందులకు యీ నెల 30 తేది వరకు శిస్తులు కట్టకూడదని తీర్మానించుకొనిరి. ప్రభుత్వము పశువుల జప్తిచేసికొని పోయినది. రైతులు చలింపకున్నారు. గ్రామమునసబు అనుములాను కోటారెడ్డిగారు రాజీనామానిచ్చిరి.

### మాలవీయ పండితుని అరెస్టు—విడుదల.

పండిత మదనమోహన మాలవీయగారు కొందరు అనుచరులతో సరిహద్దు ప్రాంతములకు పోవుచుండ క్యాంబెల్పూరునందు ఫ్రాంటియర్ రెగ్యులేషను ప్రకారం అరెస్టు చేసి రావల్పిండికి తీసికొనిపోయి వదలివేసిరి. మాలవీయగారు యీవిధముగా 7 మార్లు శాసనోల్లంఘనమును గావించియున్నారు. ముందేమిచేయుదురో యింకను తెలి

### నెల్లూరు మండలమున గొలలనరుకుట.

కోవూరు నెల్లూరు తాలూకాలందు కల్లు గొలలనరుకుట సామాన్యమైనది. మైపాడు, ఇందుకూరుపేట మొదలగు గ్రామములలో గ్రామస్థులే నరికిరి. కోవూరు ఇనమడుగు ప్రాంతములందు పోలీసు సహాయముతో వాలంటీర్లు చాల చెట్ల గొలలను నరికివేసిరి.

### మరియొక వనితకు శిక్ష.

ఢిల్లీయందు స్వర్గీయ శ్రద్ధానంద స్వాములవారి మనుమరాలు సత్యవతీదేవిగారు 108 సెక్షను క్రింద విచారింపబడి 6 మాసముల విడిఖైదు విధింపబడినది.

---

## నెల్లూరుజిల్లా జమీందారీ రైతు ప్రథమ మహాసభ.

జూను 21, 22 తేదులలో సూళూరుపేటలో జరుగును.

| | |
|---|---|
| ఆహ్వాన సంఘ సభ్యుల రుసుము | రు. 2—0—0 |
| ప్రతినిధులకు | 0—8—0 |
| ప్రేక్షకులకు | 0—4—0 |

టి. పోలయ్యనాయుడు,
స్వాగత సంఘాధ్యక్షుడు.

## ఆంధ్ర జమీందారీ రైతు మహాసభ.

జూను 22 తేది సూళూరుపేటలో జరుగును.

| | |
|---|---|
| ప్రతినిధి రుసుము | 0—8—0 |
| ప్రేక్షక రుసుము | 0—4—0 |

---

### దర్శనాదాడి.

దర్శనాదాడిని సాగించుటకు వాలంటీరు జట్లు ఆ ప్రాంతములందు కూడుచున్నవి. ఉక్కాడియందు 144 సెక్షను ధిక్కరించుచు మణిలాల్ పటేలుకన్యగారి యాజమాన్యమున ఒక పెద్ద ఉత్సవము జరిగినది.

### నేపాడులో అరెస్టులు.

నేపాడుకోపాదులు ఊడిసందర్భమున 28 వాలంటీర్లు అరెస్టుచేయబడిరి. రాజమహేంద్రవరమున పాలకోడేటి సూర్యప్రకాశరావుగారికి 117 సెక్షను వుప్పుచట్టము 74 సెక్షను క్రింద 2 ఏండ్ల కఠినశిక్ష విధింపబడినది. యీ నేరమునకే నెల్లూరులో 4½ మాసముల శిక్ష ఒసంగబడినది.

## కాళిందీనది పారుదల.

### వేంకటగిరి జమీందారుల ఉపేక్ష.

25—5—1930 సం॥ పగలు 2 ఘంటలకు సూళూరుపేటలో కాళిందీనది పారుదల క్రింద రైతులందరు మారంరెడ్డి సుబ్బరాఘవరెడ్డిగారి అధ్యక్షత క్రింద సమావేశమై ఇట్లు తీర్మానించిరి.

1. "వెంకటగిరి జమీన్దారి యిలాకా పోలూరు తాలూకాలో చేరిన కాళిందినదివల్ల పారుదల అయ్యే కాల్వలు చెర్వులు చాలాకాలముగా అనగా షుమారు నలుబది సంవత్సరములుగా మరమ్మతులు లేక సదరు కాల్వలు వగయిరా పారుదలలు చాలా హీనస్థితికి రాబడి అందువల్ల ఈపారుదల క్రింద రైతులెల్లరు చాలా కష్టములు అనుభవించుచూ అట్లు జమీందారువారు రిపేరుచేయక పోవుట చాలా అక్రమమనిన్నీ చాలా అన్యాయమనిన్నీ, అభిప్రాయపడుచూ యికనైనను జమీందారుగారు వెంటనే సదరు రిపేరు వగయిరా కార్యక్రమమునకు పూనుకొని తక్షణం నెరవేర్చి, కోల్పోయిన రైతుల సానుభూతిని తిరుగా సంపాదించవలసినది" యని యీసభవారు తీర్మానించుచున్నారు.

ఉపపాదకులు:—తనమాల మునుస్వామి రెడ్డి
ఆమోదకులు:— నక్కేటి సుబ్బయ్య.

2. "సదరు పారుదల విషయమున అవసరమగు యావత్తుచర్యలు జరుపుటకు సంపూర్ణాధికారముతో ఈక్రింది వారిని ఉపసంఘ సభ్యులుగా యెన్నుకోవడమైనది. యీ ఉపసంఘము యొక్క యావత్తు కార్యక్రమము నడుపుటకు ఈ ఉపసంఘ సభ్యులగు బద్దిపూడి వెంకటనారాయణ రెడ్డిగారికి సర్వాధికారమివ్వడమైనది.

ఉపసంఘసభ్యులు:—

కిలారి మునుస్వామినాయుడు.
బద్దెపూడి వీరారెడ్డి.
బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి.
నక్కేటి సుబ్బయ్య.
మిాంజూరు మునుస్వామి రెడ్డి.

పైతీర్మానములు ఏకగ్రీవముగా అంగీకరించడమైనది.

## పాములకాల్వ క్రింద వ్యవసాయము.

వెంకటగిరి జమీను రైతుల కార్యోత్సాహము.

25—5—1930 సం॥ పగలు 3 ఘంటలకు సూళూరుపేట సత్రంలో పాముల కాల్వక్రింద పారుదలకాతగిన గ్రామముల రైతులందరు మారంరెడ్డి సుబ్బరాఘవ రెడ్డిగారి అధ్యక్షత క్రింద సమావేశమై క్రింది తీర్మానముల గావించిరి.

1. వెంకటగిరి జమీన్‌దారి యిలాకా పోలూరు తాలూకాలో చేరిన పాములకాల్వక్రింద పారుదలకాతగిన (1) వెల్లూరుపాడు, (2) కావలూరు, (3) గిద్దగుంట, (4) కొండెంబట్టు, (5) జువ్విచెలిక, (6) మన్నారుపోలూరు, (7) పసుమటి ఖండ్రిక, (8) పులివేంద్ర, (9) ఆరుగుండాల, (10) ఖాశింఖాను ఖండ్రిక వగయిరా గ్రామాముల రైతులు సరియైన నీటి పారుదలలు లేక చాలా బాధలుపడుచూ సరి అయిన పంటలు లేక రైతుల ఆర్థికస్థితి తగ్గి, అప్పులు చేసి శిస్తులు చెల్లించుకుంటూ పడరాని యిడుములు పడుచుండుటవల్ల జమీందారుగారు వృథాగా సముద్రమునకు నీరు ప్రవహించుచుండు పాములకాల్వకు అడ్డకట్ట కట్టి పై గ్రామాములకు కాల్వలు త్రవ్వించి రిపేరీ యెరుగని చెర్వులను రిపేరీలు చేయించి ఈ రైతుల అభివృద్ధికై జమీందారుగారు వెంటనే కను శ్రద్ధవహించి పై కార్యక్రమమును నెరవేర్చవలసినదిగా యీసభవారు ప్రార్థిస్తున్నారు.

2. పై విషయమున అవసరమగు యావత్తు కార్యక్రమము నడుపుటకు ఈ క్రిందివారిని ఉపసంఘసభ్యులుగా యెన్నుకుంటూ కార్యక్రమము నడుపుటకు వేనాటి మునుస్వామిరెడ్డిగారికి సంపూర్ణ అధికారమివ్వడమైనది.

చిల్లకూరు మునుస్వామిరెడ్డి—వెంగ్లూరుపాడు.
చిల్లకూరు రామసుబ్బారెడ్డి—ఖాశింఖానుఖండ్రిగ.
గండవరం నారాయణస్వామిరెడ్డి—గిద్దగుంట.
వేనాటి వీరరాఘవరెడ్డి—చేనిగుంట.
వేనాటి రంగారెడ్డి—కట్టవ
వేనాటి మునుస్వామిరెడ్డి—చేనిగుంట.

పై తీర్మానములు యేకగ్రీవముగా అంగీకరింపబడినవి.

## వార్తావాహిని.

### ఫిలిప్పయిను దీవులకు స్వాతంత్ర్యము.

అమెరికా స్వాధీనమునందున్న నీగ్రోదేశము ఫిలిప్పయిను దీవులకు స్వాతంత్ర్య మొసగవలయునని సెనేటు కమిటీవారు తీర్మానించిరి. క్రొత్త రాజ్యాంగ విధాన మొసంగబడును. దేశీయులు సంపూర్ణ స్వాతంత్ర్యమును గోరుచో దానికి అనువైన రాతీలు చేరపబడును.

### సిరియాకు స్వాతంత్ర్యము, సత్యాగ్రహ విజయము.

ఆసియా ఖండమునందు సిరియా దేశము కొన్నటి యుద్ధానంతరము ఫరాసు అధీనమున నుండెను. ఆ దేశీయులు స్వతంత్రసంపాదనమునకై గాంధిమహాత్ముని సత్యాగ్రహమనబడు విధానము నవలంభించను ప్రారంభింపగనే ఫ్రెంచివారు పెద్ద మనస్సుచేసికొని సిరియనులకు రాజ్యాంగ ప్రణాళిక నొసంగిరి.

### ఇండియా నుండి ఇంగ్లండుకు టెలిఫోను.

భారత దేశమునుండి ఇంగ్లండు దేశమునకు తంతిలేని టెలిఫోను విధానమును నిర్మింపను ప్రయత్నములు జరుగుచున్నవి. పనులన్నియు మూడు నెలలలో ముగియును. అటు తరువాత పని ప్రారంభింపబడును.

### 22 సం॥ వైమానికురాలు.

ఇంగ్లండులో యీ నెల 4 తేది 22 ఏండ్ల బాలిక మిస్. అమిజాన్సన్ అను నామె ఏకాకిగా విమానమున బయలుదేరి 20 దినములలో సురక్షితముగా ఆస్ట్రేలియాయందు దిగినది. సామ్రాజ్యమంతయు యీమెను అభినందించుచున్నారు. ఇంగ్లండులో ఒక పత్రిక 10000 పౌనుల విరాళ మీమెకొసంగినది.

### ప్రభుత్వ ఔదార్యము.

పెషావరుజిల్లాయందు వానలులేక దారుణ కాటకము సంభవించుటచే ప్రభుత్వమువారు రు. 200000 లు శిస్తు ముజరాయిచ్చిరి.

### కూలీల పోరాటము.

రంగూనులో రేవు కూలీల సమ్మె జరిగినది. సమ్మె ముగియగానే తెలుగువారు పనిలో చేరగా బర్మావారికి వీరికి పోరాటము జరిగినది. యిరు పార్శ్వము 80 మందికి గాయములు తగిలినవి. 3 గురు తెలుగువారు చనిపోయిరి.

### కాంగ్రెస్‌పత్రిక నిలిచిపోవుట.

మద్రాసు అన్నపూర్ణగారిచే నెలకొల్పబడిన కాంగ్రెసుపత్రిక ప్రస్తుత సంపాదకులు క్రొవ్విడి లింగరాజుగారు జెయిలుకుపోగా క్రొత్త డిక్లరేషనుకు రు. 2000 లు ధరావత్తు కోరుటచే పత్రిక ఆగిపోయినది, ఇక వైక్లోస్టయిలులో వెలువడును.

### క్రొత్త గ్రహము పేరు.

నెప్ట్యూను సమీపమున నూతనముగా కనుగొనబడిన పెద్ద నక్షత్రమునకు "ప్లూటో" అను పేరు పెట్టబడినది.

### మదరాసు శాసనసభ ఎన్నిక.

మదరాసు శాసనసభలకు గూర్చి శ్రీ గవర్నరుగారు త్వరలో ఒక ప్రకటనను గావింపనున్నారని తెలియుచున్నది. ఎన్నికలు ఆగష్టు అంత్యమునగాని సెప్టెంబరు ఆరంభమునగాని జరుగునని ఉదకమండల వార్తలు తెలుపుచున్నవి.

### పాటియలా విచారణ.

పాటియాలా విచారణసంఘమువల్ల అసమ్మతిని తెలుపుటకు 75 మంది శిక్కులు సిమ్లాకుపోవుచుండ మార్గమున నిరోధింపబడిరి. అందుచే ఒక రాయభారమును పంపుచున్నారు. విచారణాధికారి ఫిడ్జి ప్యాట్రిక్ గారిని పాటియాలా మహారాజుగారే సూచించుటచే ప్రజలకు న్యాయము జరుగదనుచున్నారు.

### సంస్థాన ప్రజాసంఘకార్య నిర్వాహకవర్గము వారు యీ క్రింద ప్రకటనను గావించుచున్నారు:—

ఇప్పటి విచారణయందు పాల్గొనరాదని తీర్మానించుచు యీ కారణములదెలిపిరి—విచారణ శాస్త్రసమ్మతముగాదు. (మాంటుఫర్డుచట్టం 309 పారా ప్రకారం 5 గురు గల సంఘమును హై కోర్టు న్యాయవాది యాజమాన్యమున వైస్రాయి నియమింపవలయునని యున్నది.) యిప్పటి అధ్యక్షునికి న్యాయశాస్త్ర పరిజ్ఞానములేదు. మరియు పాటియాలా మహారాజాగారిచేతనే నియమింపబడియున్నాడు. దీనికి తోడు రహస్య విచారణమున ప్రజలకు న్యాయముజరుగదు. ఇది గానిచో రాజాగారు సంస్థాన సంరక్షక శాసనముక్రిందనిందమోపిన ప్రజలపై ప్రభుత్వకోర్టులో కేసుదెచ్చి ప్రభుత్వాధిపత్యము నంగీకరించి యుండవలసినది.

### హిందూ మహమ్మదీయ పోరాటము.

ఢక్కాలో స్వల్ప కారణముపై హిందువుల మధ్య మహమ్మదీయులమధ్య పోరాటము జరిగినది. ఇండ్లు కాల్చబడినవి. ఇరుతెగలందు చాలమంది చంపబడిరి. శాంతిస్థాపనమునకు తీవ్రప్రయత్నములు జరుగుచున్నవి.

### ఐరోపీయ ఉద్యోగిని చంపుట.

పెషావరు ప్రాంతమున గుజర్ గాక్ హి గ్రామమున జరిగిన గలభాలయందు మర్ఫీ అను పోలీసు ఉద్యోగి రాళ్ళదెబ్బలలో

## సింహపురి పత్రికను ధరావత్తు కోరుట.

నెల్లూరునందు పాటూరు సుబ్బారావయ్యగారి సంపాదకత్వముక్రింద 10 సంవత్సరముల క్రిందట ప్రారంభింపబడిన 'సింహపురి' పత్రికను వదరాయ ప్రభుత్వమువారు రు. 500 లు ధరావత్తు నడిగిరి. అందుచేత ఇకముందు సైక్లోస్టైలులలో ప్రచురింపబడునని తెలియుచున్నది. ఇది అదివరకు సైక్లోస్టయిలులో ప్రారంభింపబడినది.

## రీనాల్డ్సుగారు ఇంగ్లండుకు వెడలుట.

గాంధి మహాత్ముని లేఖను వైస్రాయి కంద జేసిన రేనాల్డు రేనాల్డ్సుగారు జూన్ నెల 11 వ తేది ఇంగ్లండుకు ప్రయాణమై పోయెదరు. ప్రత్యేకముగ జైలులోనుండు గాంధీని తను చూడవలెనని కోరుటచే అట్లు చేయుటకు పై అధికారుల అనుజ్ఞను కోరుచున్నారు.

---

## విజ్ఞాన వాటిక.

క్రైడ్ అను పేరుగల రైలు ఇంజను ప్రపంచములోకెల్ల ప్రాతది. ఇది 1864 లో నిర్మింపబడి ఇంగ్లండు దక్షిణమున నయిట్ క్రేవమున పని చేయును ఇంతవరకు 1500000 మైళ్లు నడచినది.

* — *

అదెదెబ్బు నాటకమున తురకగర్భమునందు పోటీ జరిగినది. అందు ఒకరు 43సెకండ్లలో తుదవరకు చేసి ప్రపంచ రికార్డును పొందినాడు. ఇంతకుముందు ఒకడు 46 సెకండ్లలో ముగించియుండినాడు.

* * *

అమెరికా హత్యల వృద్ధి. 1929 లో 141 అమెరికా నగరములలో 18,000,000 జనాభాకుగా 8998 హత్యలు జరిగినవి. అనగా 10 వేలకు 10½ చొప్పున.

* * *

జర్మనీవారు ఒక రైలు యింజనును పోలి యుండు వాహనమును నిర్మించిరి. ఇది చమురుచే నడచును. 1000 మైళ్ళ కొకసారి చమురును నింపవలయును.

* * *

ఫ్రాంసులో పెన్‌సిల్‌వానియా వాస్తవ్యుడు పోల్ కాంబెన్ అను వారొకరు ఒక పోస్టు కార్డునందు 5100 మాటలను వ్రాసినాడు. యింతకు ముందు న్యూయార్కు వాస్తవ్యుడు ఒకడు 3205 మాటల వ్రాసినాడు.

* * *

యూరపునందు హాప్‌కిన్‌డె ఫ్యూటిన్ నగరమునకు ప్రయాణీకులు రైలులో పోవుచునే వయిర్‌లెస్ వలన వివిధ ప్రదేశములందలి గాన వినోదముల వినగలుగుచున్నారు.

* * *

ఆఫ్రికాలో జరిగిన దారుణ బోయరు యుద్ధమునందు 8000 మరణించిరి. కాని ప్రతి ఏటా మోటారు ప్రమాదముల వలన 7000 మంది మృతులగుచున్నారు.

* * *

ఆలెగ్జాండ్రియా యందలి పాంపీస్ స్తంభ మంతయూ ఒకటేరాయి. 307 క్రీ.శ.లో నిర్మింపబడినది. 88 అడుగుల ఎత్తు 9 అడుగుల మధ్య కొలత, 216 టన్నుల బరువు గలిగియున్నది. ఇంతది ప్రపంచమునందెచ్చటాలేదు.

* * *

న్యూయార్కు ప్రాంతమున దుక్కిదున్నుటలో పందెము జరిగినది. బహుమతి నొందినవారు 8½ గంటలలో 22230 చదరపుఅడుగులను దున్నినారు.

* * †

ప్రప్రథమమున భాషా ప్రపంచమున చైనా యందు నిఘంటువు సంకలనము చేయబడినది.

* * *

భాగ్యవంతులకే భాగ్యం చేరును అంటుంటారు: లోకములో కెల్లరటి ధనికుడై పాలుకు 9 కోట్ల రూపాయలకుపైన ఇన్‌కంటాక్సు చెల్లించుచున్న హెన్రీఫోర్డుగారికి ప్లానన్సు స్కూలి బ్యాటిల్ సగ పనిపోవుచూ 100 డాలర్ల వీలువ్రాసి పోయినది.

* * *

ప్రపంచములో 2000 రకముల దోమ లున్నవి. ఇంగ్లండులో 26 జాతులు మాత్రమున్నవి. ఒక్కొక్క జాతి నిర్మూలనమునకు ఒక్కొక్క విధానము గావలసియున్నది.

* * *


ధూమండలమునకు దీనిమూలముననే రోగవిమోచనముకలదు. రిరకములోనికి ద్రావక మెక్కించనక్కరలేదు.

నిమిషమునకే గొప్పగుణము. ఇంతవరకు యిట్టి ఔషధరాజములేదు.

పూచీ-(ఆంధ్రులకు)-పూచీ

మరణాసన్నరోగిని రూఢిగా జీవింపజేయను పూచీ.

5 తులములకు తక్కువ పంపుటకు వీలులేదు

**ఇంజక్షన్ లేహ్యం.** (రిజష్టర్డు.)

60 సంవత్సరములలోపు స్త్రీకి గర్భోత్పత్తి కలుగును. పూచీ

40 దినములకు సరిపడు 5 తు॥ డబ్బీ రూ 40—0—0.

ఎట్టి రోగము రొట్టికృపదశలోనుండినను దివ్యమగు శక్తినిచ్చి రోగములనుమాపి, వంశములనిల్పునట్టి ఘనౌషధము. ప్రపంచములో యిట్టి మహోత్కృష్ట ఔషధ మెవరిచేతను తయారుచేయబడి యుండలేదు. పటాటోప ప్రకటనలనుగాంచి మోసపోయినవారు దివ్యౌషధముల తృణీకరించుటవల్ల గొప్పచిక్కుల నొందెదరు. కుష్ఠరోగములు, కుష్టు, వ్రణములు, సవాయి, పైత్యాద్యములు, మూర్ఛ, పిచ్చి, చెవుడు, వగైరాచికములు, వాటి అంగవైకల్యములు, గ్రుడ్డి, నపుంసకత్వము, రోగములు చెప్పినట్లు నివారణచెందును. గ్యారంటీ, పేలుకుపేలు వ్యయపరని నూతనముగా తయారుచేయబడినది. సమిపమున రొకసారి రోగిని మంచస్థితిలోనికి తెచ్చును. పూచీగా ఒక్క మోతాదుకే మంచిగుణము. జర్మనీ, జపాను, ఇంగ్లండు, అమెరికా, యిటలీ, టర్కీ, గ్రీసు, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా, ఆఫ్రికా తదితర మహాదేశములందున్న మేధావంతులు దీని నిర్మాణ రహస్య మెరుంగరు. ఆంధ్ర మండలమునందిది మా చేతనే తయారుచేయబడినది. దీనికి మేమే యాజమాన్యులము. దీని గొప్పశక్తికి మేము చిక్కులి గర్వించు చున్నాము. ఔషధము మూలమున మీరోగము కుదురనిచో మీసొమ్ము మీకు నిరాక్షేపణగా తిరిగి పంపివేయుదుము. వివరములకు రు. 0—2—0 లు స్టాంపును, శాంపిలుకు రు 1—0—0 న్ని పంపించవలెను ఆర్డరులో సగము సొమ్మున్నూ రోగియొక్క ఫోటోపటమును, పంపించవలెను. అనేకులు ఏజన్సీలీయుడని వ్రాయుచున్నారు. వారిక్రింద నిబంధనలు గమనించవలెను. మదరాసు రాజధానిలోవారు రు 300 లును, యితర రాజధానులవారు రు 500 లును ధరావత్తు చెల్లించవలెను.వీరికి ఏజన్సీ లీయబడును. ఇంకను ఏజన్సీ వివరములు తెలియువారు రు 0—8—0 లు తపాల బిళ్లలను పంపించవలెను.

విద్యుచ్ఛక్తి కిరణములు యిందు నూతనముగా మిళితము చేయబడియున్నవి. చర్మమూసుకటలు, కంటి, వంకరజేరు పోయిన ముక్కు మరల వచ్చుటలు విశేషసేవమీద జరిగితీరును.

ది జర్మన్ ఇన్‌జెక్షన్ లేహ్య మానుఫేక్చరింగు కంపెని, (రిజష్టర్డు.)

వృద్ధగౌతమి, గాడిలంక, ముమ్మిడివరంపోస్టు. (తూర్పు గోదావరిజిల్లా.

(వశా) 5 తులములకు తక్కువ పంపబడదు


సంపాదకుడు ప్రకాశకుడు, నెల్లూరు వెంకట్రామానాయుడు. శారదా ముద్రాక్షరశాలలో ముద్రింపబడినది నెల్లూరు.